

# గేమ్

- అడపా చిరంజీవి

మదాలస పెళ్లయి రెండురోజులే అయింది. పెళ్లికొడుకు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. సెలవు ఇక వారం రోజులే వుంది. అందువల్ల ఎక్కడికీ హనీమూన్ ట్రిప్ వేసుకోలేదు. అసలు ఆ జంట, హైదారాబాద్ సరిహద్దులు దాటి ఎక్కడికీ వెళ్లదలుచుకోలేదు. వారం రోజుల్లో తిరిగి అమెరికా వెళ్లిపోవాలంటే రాకేష్‌కి చాలా బాధగా వుంది. అతడి బాధని గ్రహించిందో ఏమో ''ఇప్పటినుంచే బెంగ పెట్టుకుంటే ఎలాగండీ'' కాస్త సిగ్గుపడుతూనే చెప్పింది మదాలస.



# కథ



''నీకేం...నువ్వు ఎన్నయినా చెబుతావు, వారం రోజుల్లో అమెరికా వెళ్లిపోవాలనే ఆలోచన వస్తేచాలు నాకు కాళ్లూ చేతులూ ఆడటం లేదు'' అన్నాడు రాకేష్.

ఆ క్షణంలో అతడి ముఖం చూసి నవ్వాపుకోడానికి విశ్వప్రయత్నం చేసి, అది సాధ్యం కాక పకపకా నవ్వింది మదాలస.

ఆమెని ఏమీ అనలేక అతడు మౌనం వహించాడు. నవ్వినందుకు వెంటనే సారీ చెప్పిందామె.

''సరే సరే...క్షమించేశానుగానీ, నాదొక విన్నపం'' అన్నాడు రాకేష్ నాటకీయంగా. అదేమిటన్నట్టుగా మదాలస కళ్లతోనే ప్రశ్నించింది.

''ఈ వారం రోజులూ గంగాళమన్ని అనుభవాలు, గంపెడు అనుభూతులు, గుప్పెడు జ్ఞాపకాలు గుండెల నిండా నింపుకునేలా నాకు సహకరించు'' అన్నాడు. నవ్వబోయి, సిగ్గుపడి తలదించుకుంది. ఆమె చుబుకాన్ని మునివేళ్లతో సుతారంగా పైకెత్తాడు. సరేనా అన్నట్టుగా ఆమె కళ్లల్లో కళ్లుపెట్టి చూశాడు.

లేడి కళ్లలాంటి పెద్ద పెద్ద కళ్లేమో, తదేకంగా చూసి, అరమోడ్పు కళ్లతో అంగీకారసూచకంగా తల వూపింది మదాలస.

కౌగిలిలో బంధించాలనే తహతహతో, వెంటనే ఆమె అరచెయ్యి పట్టుకుని తనవైపు లాక్కోబోయాడు.


అది గ్రహించి, చెయ్యి వదిలించుకుని మెరుపులా అక్కడి నుంచి పారిపోయింది మదాలస.

బయట తలుపు గడియపెట్టి, కిటికీలోంచి చూసి వెక్కిరించింది.

''ఇదేంటిది! ఇప్పటి వరకూ నేను చెప్పిందేమిటి, నువ్వు చేసేదేమిటి?'' అన్నాడు రాకేష్ ఉక్రోషంగా.

''మీరు కోరిన గంగాళంలో ఇది ఒక చిన్న అనుభవం. మధురమైన అనుభూతి. మీ గుప్పెడు జ్ఞాపకాల్లో ఇది చేరింది. అమెరికా వెళ్లాక, గుండెల్లోంచి వెలికితీసి మురిసిపోండి!'' అంటూ కిలకిలా నవ్వి, కిటికీ మూసేసింది.

***



ఊహల పల్లకిలో ఊరేగించి, వెన్నెల పక్కేసి, వెండిమబ్బుల్లో మంచు ముత్యాల జల్లుల్లో మల్లెపూల గుబాళింపుతో ఇరు శరీరాలను ఏకం చేసి, కోటి ఆశలనూ శతకోటి కోర్కెలనూ తీర్చే మధురానుభూతుల శుభరాత్రి, అది తొలిరాత్రి.

'తొలిరాత్రి' మాట విన్నప్పుడల్లా మదాలస మనసంతా మధురోహలతో నిండిపోతుంది. ఆ మధురానుభవం తాలూకు అనుభూతి పరిమళాలను ప్రోగుచేసుకుని పదిలపరుచుకోవాలని మనసు తహతహలాడుతుంది.

అందరు ఆడపిల్లల్లాగే ఆమెకూ వివాహ జీవితం మీద అందమైన ఆశలున్నాయి. మరపు రాని కోర్కెలున్నాయి. వాటిలో కొన్నయినా నిజం చేసుకుని జీవితాన్ని పండించుకోవాలని వలపువాకిళ్లనిండా మధురభావాల సుమమాలల్ని కట్టిందామె. వెన్నెల మెట్లెక్కి, ఊహల పల్లకిలో విహరించడానికి తనువునూ మనసునూ సమాయత్తం చేసుకుంది.

కానీ వాళ్లకింకా ఆ ముహూర్తానికి సమయం రాలేదు. ముహూర్తబలం కోసం మరో మూడు రోజులు ఆగాలన్నారు. ఇలాంటి ముహూర్తాల పట్ల రాకేష్‌కి అంతగా నమ్మకాలు లేవు. కానీ పెద్దల మాటని కొట్టిపారేయలేక సరేనన్నాడు. అప్పటి వరకూ ఖాళీగా వుండలేక, శోభనం జరిగేలోపు మదాలసకి మరింత దగ్గరవ్వాలని తన ప్రయత్నాలు తను చేస్తున్నాడు.

***

సిగరెట్ వెలిగించి కిటికీలోంచి బయటికి చూసిన రాకేష్‌కి, తోటలో మల్లెపూలు కోస్తూ కనిపించింది మదాలస.

కొమ్మ కాస్త పైకి వుండేసరికి చెయ్యి పైకెత్తి కోస్తుంటే, ఆమె పైట పక్కకి తొలగి, ఎద పొంగుల అందం అతడి కంటపడింది.

మునివేళ్లమీద నిలబడి పూలు కోస్తూనే వుందామె.

అపురూపమైన ఆ దృశ్యాన్ని మది గదిలో బంధిస్తూ, కనురెప్ప కూడా వేయకుండా అలాగే చూస్తున్నాడు రాకేష్. అలా చూడటం ఎంత నచ్చిందంటే, అతడు తన చేతిలోని సిగరెట్ కాల్చడం కూడా మర్చిపోయాడు.

సిగరెట్ చివరి ముక్క చేతిని చురుక్కుమనిపించేసరికి, ఉలిక్కిపడి దాన్ని వదిలేసి తనలో తనే నవ్వుకున్నాడు.

సరిగ్గా అప్పుడే తననెవరో గమనిస్తున్నట్టు అనిపించి, మదాలస కిటికీ వైపు చూసింది. దొంగచూపులు చూస్తున్న రాకేష్‌ని గమనించి, నవ్వింది.

ఆమె నవ్వేసరికి, కన్నుకొట్టి సైగ చేశాడు రాకేష్.

చిలిపిగా చూసి, తల అడ్డంగా వూపుతూ పూలసజ్జతో గబగబా ఇంట్లోకి వెళ్లిపోయింది.

***

ఓ గంట తర్వాత టీ కప్పుతో అతడి గదిలోకి అడుగుపెట్టింది మదాలస.

టీ అందించి వెళ్లిపోబోయింది. కానీ అతడు వెళ్లనివ్వలేదు, గుమ్మానికి అడ్డంగా నిలబడ్డాడు.

''పనివుంది. వెళ్లనివ్వండి, ప్లీజ్..'' అంది అర్థింపుగా.

''నీతో నాకూ పనివుంది'' అన్నాడు రాకేష్.

''అదేంటో నాకు తెలుసు, ఇప్పుడు కాదు'' అంటూ నవ్వింది.

''మీ దొంగచూపులు నేను చూశాను'' అంటూ అర్థనిమీలిత నేత్రాలతో చూస్తూ సిగ్గుపడింది.

అతడామె చెయ్యి పట్టుకోబోయాడు. ''అమ్మ పిలుస్తోంది'' అని ఆమె అనేసరికి అతడు కంగారుపడ్డాడు. ఆ చిన్న అవకాశం చాలు ఆమెకి. మెరుపులా అక్కడినుంచి తప్పించుకుని పారిపోయింది.

***

ఆ మర్నాడే శోభన ముహూర్తం.

మరొకరోజు ఆగాలంటే అతడికి చాలా కష్టంగా వుంది. అయినా తప్పదు. పెద్దవాళ్ల నిర్ణయాలను తప్పు పట్టకూడదనే సంస్కారం అతడికుంది.

ఆరోజు అనుకోకుండా అతడికి ఓ మహత్తరమైన అవకాశం వచ్చింది. పెరటి బాత్రూములు ఖాళీ లేకపోయేసరికి, రాకేష్‌కిచ్చిన రూములో వున్న అటాచ్‌డ్ బాత్రూంలో మదాలస స్నానం చేయవలసి వచ్చింది.

గది బయట అమ్మలక్కలు ఏవో పాత పెళ్లి ముచ్చట్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. తననెవరూ గమనించే పరిస్థితి లేదని గ్రహించిన రాకేష్, ఆ అవకాశాన్ని వదులుకోదలుచుకోలేదు.

అటూ ఇటూ ఓసారి చూసి, బాత్రూమ్ కీ హోల్ నుంచి లోపలికి తొంగిచూశాడు.

షవర్ కింద జలకన్యలా మదాలస స్నానం చేస్తోంది.

బంగారంలా వున్న పచ్చని ఆమె శరీరం మీద ఏకధాటిగా కురుస్తున్న నీటి తుంపరలు మంచి ముత్యాల్లా మెరుస్తున్నాయి.

తడిసి ముద్దయిన పొడవైన కురుల్ని అలవోకగా వెనక్కు వేసుకుంది ఆమె.

అతడి కనుల ముందు మెరుపులు మెరిసినట్టయింది.

ఎంతో శ్రద్ధతో బ్రహ్మ చెక్కిన శిల్పం కళ్లముందు సాక్షాత్కరించినట్టు, కళ్లప్పగించి మంత్రముగ్ధుడిలా అతడు అలాగే చూస్తూవుండి పోయాడు.

ఆమె దేహం మీద అతడి చూపులు గుచ్చుకున్నాయో ఏమో, వెంటనే కీ హోల్‌కి అడ్డంగా టవల్‌ని వేలాడదీసింది మదాలస.

అయినా అతడు నిరాశపడలేదు. తన్మయంగా తను చూసిన అందాన్ని మనోఫలకం మీద ముద్రించుకుని, అపురూపమైన ఆమె తన స్వంతమైనందుకు ముగ్ధుడైపోతూ వూహల్లోకి వెళ్లిపోయాడు.

***

ప్రతి యువతి, యువకుడు కలలుగనే మరపు రాని రోజు వాళ్లిద్దరి జీవితంలో, ఆరోజు రానేవచ్చింది.

మూడంతస్థుల భవనం డాబామీద వెన్నెల పక్కేసి, అందరూ పక్కకి తప్పుకున్నారు.

ఆ చుట్టుపక్కల అంత ఎత్తయిన భవనం ఏదీ లేదు. డాబాని కవర్ చేస్తూ మల్లెతీగలు, క్రోటన్స్ మొక్కలూ వున్నాయి.

హంసతూలికాతల్పం లాంటి మంచం మీద మల్లెలు, మంచుపూల వానలా.

సిగ్గుల మొగ్గలా మదాలస ఓ వారగా కూర్చుని వుంది.

ఆమె దరిచేరిన రాకేష్, సున్నితంగా ఆమె చుబుకం పట్టుకుని పైకెత్తాడు.

అరమోడ్పు కళ్లతో కాస్త ధైర్యంగా అతడి వైపు చూసి చిరునవ్వు నవ్వింది మదాలస.

రాకేష్ చేయందించేసరికి ఆమె లేచి నిలబడింది.

ఆమె భుజం మీద చేతులేసి, దీక్షగా ఆమె కళ్లల్లో కళ్లుపెట్టి చూశాడు రాకేష్. ''ఇలా చూడటమెందుకో తెలుసా?''

''తెలీదు.''

''నీ సిగ్గుని వదిలించడానికి..'' అంటూనే ఆమెని హఠాత్తుగా బిగికౌగిలో బంధించాడు.

ఆమె తనువంతా పులకించింది. ఏదో తెలీని బెరుకుతో మదాలస అధరాలు అదురుతున్నాయి.

ఆ బెరుకును పోగొట్టుకోడానికి ''ఇది దేనికి?'' అంది అమాయకంగా చూస్తూ.

'అవిదిత సుఖదుఃఖం నిర్గుణం వస్తుకించి
జ్జడమతి రిహా కశ్చిన్మోక్ష ఇత్యాచ చక్షే
మమ తు మత మనంగ స్మేర తారుణ్య ఘూర్ణ
న్మద కల మదిరాక్షీ నీవిమోక్షో హి మోక్షః'

–అంటూ కాళిదాసు రచించిన ముక్తక కావ్యం 'శృంగార తిలకం'లోని ఓ పద్యం చెప్పాడు. ''దీని అర్థం తెలుసా?'' అన్నాడు.

''సుఖదుఃఖాలకు అతీతమయిందీ, కంటికి కనిపించనిదీ, గుణం లేనిదీ మోక్షమని రసికత తెలియని వాళ్లు చెప్పే మాటలవి. మదనోద్రేకంతో రెచ్చగొట్టి, మత్తుకళ్లతో మనసును రగిలించి, చిరునవ్వుతో చిత్తాన్ని చిత్తు చిత్తు చేస్తూ, అందంతో మదికి విందు చేసే నీవంటి సుందరి బంధంలో లభించేదే మోక్షం'' అని ఆమె అర్థం చెప్పేసరికి, అతడు విస్తుపోతూ మదాలస వైపు చూశాడు.

''అయ్యబాబోయ్! నువ్వంటే ఏమో అనుకున్నాను, నాకంటే రెండాకులు ఎక్కువే చదివావ్!''

''ఏదో...అనుకోకుండా ఎక్కడో చదివిన జ్ఞాపకం...'' ముక్తసరిగా అందామె.

ఇక మాటలు అనవసరం అన్నట్టు, ఆమె పైట పట్టుకుని లాగాడు రాకేష్.

పై ఎదను పొదుచుకొచ్చేలా ఎద గిరులు తొందర చేస్తున్నాయి.

అతడి చూపుల తూపులు ఎక్కడ తాకుతున్నాయో ఆమె గమనించింది. ''ఎందుకలా కొత్తగా చూస్తున్నారు, చూడవలసిన అందమంతా ఆరోజు నేను స్నానం చేస్తున్నప్పుడే చూసేశారుగా!'' అంది మదాలస. అప్పటికామె బెరుకు తగ్గింది.

''ఔను...కానీ పూర్తిగా ఎక్కడ చూడనిచ్చావు'' అంటూ పై ఎదను తొలగించాడు.

ఆమె ఎద బింకం, వంపుల్లోని నునుపుదనం అతడి మదిలో మన్మథతాపం రేపింది.

అద్భుతమైన అందం కళ్లముందు సాక్షాత్కరించేసరికి, ఆనందపు తీరాలను చేరుకోడానికి అన్వేషణ ప్రారంభించాడు.

అతడి పరిశోధనకు సహకరిస్తూ, అర్థాంగి అర్థానికి ఆమె న్యాయం చేసింది.

ఇరుశరీరాలు ఏకమయ్యాయి. తనువుల్లోని అణువులన్నీ ఐక్యమయ్యాయి. హిమగిరులు పొంగాయి. దావానలం జ్వలించి జ్వలించి, రగిలి రగిలి, రసరమ్య ప్రవాహమై ఆనందతీరాలకు మెరుపువేగాన చేరుకుంది.

ఉరుములు ఉరిమాయి.

మెరుపులు మెరిశాయి.

తొలకరి చినుకులు పుడమిని పులకరింపజేశాయి.

ఆనందం అర్ణవమైంది. పరవశంతో ఆమె కళ్లు మూసుకుంది.

అనురాగం అంబరమైంది. అతడు అరమోడ్పు కళ్లతో ఆమె ముఖంలోకి ఆర్తిగా చూశాడు.

***

# నయనతార మండిపాటు

నయనతార ఇటీవల తనపై పత్రికలలో వస్తున్న వార్తలను చూసి మండిపడుతోంది. ఒక సినిమాలో దుస్తులు ఎంత తక్కువగా ధరించాల్సి వస్తే ఆ సినిమాకు ఆమె తీసుకునే పారితోషకం అంత ఎక్కువ ఉంటుందంటూ ఇటీవల కొన్ని తమిళ పత్రికలు రాశాయి. 'బిల్లా'లో బికినీ ధరించినందుకు, 'సెల్యూట్'లో కురచ దుస్తులు ధరించినందుకు ఆమె భారీ పారితోషకాలు తీసుకుందని వదంతులు వ్యాప్తిలోకి వచ్చాయి. ఇవి తనకు బాధ కలిగిస్తున్నాయంటోంది నయన తార. ''నేనిక్కడికి నా శరీరాన్ని అమ్ముకోవడానికి రాలేదు; మంచి పాత్రలలో నటించి మంచి పేరు తెచ్చుకోవాలన్న ఉద్దేశ్యంతో వచ్చాను,'' అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన బాధను వ్యక్తం చేసింది. తన తొలి ప్రాధాన్యత తమిళ చిత్రాలకే అని కూడా అంటోంది. ''నాకు తెలుగులోనూ, హిందీలోనూ అవకాశాలు వస్తున్నాయి. అయినా నేను వాటిని నిరాకరిస్తున్నాను. నా గురించి చెడ్డ వార్తలు రాసేవారు ఈ విషయాన్ని గుర్తుంచుకుంటే మంచిది'' అని సలహా కూడా ఇచ్చింది.



''సార్... మనం తీసిన బ్లూఫిల్మ్ అద్భుతంగా వచ్చింది సార్, ఎక్కడా రాజీపడకుండా చిత్రీకరించాం. ఫిల్మ్ క్వాలిటీ చూస్తే మీరే ఆశ్చర్యపోతారు. విదేశీ నీలిచిత్రాల్లా 'అదే పని' అన్నట్టు కాకుండా, ఓ కథ కల్పించి, ఒక మరపురాని అనుభూతి మిగిలేలా, నీలిచిత్రాల్ని ఇంతబాగా తీయెచ్చని అందరూ అనుకునేలా చిత్రీకరించాం. విదేశీయులు చూస్తే పడిపోతారు. ఆ మాట, చూస్తే మీరే ఒప్పుకుంటారు'' గుక్కతిప్పుకోకుండా చెప్పాడు భీమరాజు.

అతడి ఎదురుగా రివాల్వింగ్ ఛైర్‌లో కూర్చుని వున్న పశుపతి లేచి నిలబడి సిగరెట్ వెలిగించాడు. పొగ వదులుతూ ''సీడీలు రెడీ అయ్యాయా?'' అన్నాడు ముక్తసరిగా.

''యస్సార్.. అంతా సిద్ధం చేశాం, మార్కెట్ చేయడమే ఆలస్యం. ఈ సీడీకి మనం ఊహించని లాభాలొస్తాయి'' అంటూ మాస్టర్ సీడీ వున్న బాక్స్‌ని అతనికిచ్చాడు భీమరాజు. ముసిముసిగా నవ్వుతూ ''అమ్మాయి మాత్రం దేవకన్యే సార్, అంత అందమైన పిల్లని ఈ మధ్యకాలంలో నేను చూడలేదు.''

''శభాష్! మంచి పని చేశారు. ఇంతకీ మన ఫిల్మ్‌లో నటించడానికి అంత ఈజీగా ఒప్పుకుందా ఆ పిల్ల?'' సిగరెట్ నుసి విదిలిస్తూ నవ్వి, సీడీ బాక్స్‌ని టేబుల్ మీద పెట్టాడు పశుపతి.

''లేదు సార్, ఒకపట్టాన ఒప్పుకోలేదు. అప్పుడు సలహా మీరే చెప్పారు కదా! అలాగే చేశాం. వాళ్ళమ్మని కిడ్నాప్ చేసి తీసికొచ్చి లోపల పడేశాం. నటించడానికి ఒప్పుకోకపోతే, ఆ పిల్ల అమ్మని రేప్‌చేసి చంపేస్తామని బెదిరించాం. వెంటనే ఒప్పుకుంది. మీ సలహా మంత్రంలా పనిచేసింది'' చెప్పాడు భీమరాజు.

''మరి ఆ కుర్రాడు...'' ప్రశ్నార్థకంగా చూశాడు.

''వాడో ఇంజనీరింగ్ స్టూడెంట్, అందమైన అమ్మాయి పొందు అనేసరికి చంకలు గుద్దుకుంటూ ఒప్పుకున్నాడు. తీరా బ్లూఫిల్మ్ అనేసరికి కాస్త వెనకాడేడుగానీ, ఒప్పించాం!''

ఇలాంటి ఇంటర్నేషనల్ క్రూక్స్, బ్లూఫిల్ముల్లో నటించే ప్రొఫెషనల్స్‌తో పాటు బయట అందమైన జంటల్ని, ముఖ్యంగా అమ్మాయిల్ని వేటాడి పట్టుకుంటారు. ఒప్పుకున్నారా సరేసరి, లేదంటే బెదిరించీ భయపెట్టీ తమ పద్ధతుల్లో ఒప్పిస్తారు.

''టైటిల్ ఏం పెట్టారు?'' అడిగాడు పశుపతి.

''గేమ్!'' చెప్పాడు భీమరాజు.

''పేరు ఏదైతే ఏంటిలే, మనకి కోట్లు కావాలి.''

''ఔను సార్...''

''దేవకన్య ఎక్కడుంది?'' సిగరెట్‌ని యాష్ ట్రేలో కుక్కుతూ నర్మగర్భంగా నవ్వాడు పశుపతి.

''ఆనవాయితీ ప్రకారం ఇక్కడికే తీసుకొచ్చాను, పక్కగదిలో వుంది'' చెప్పాడు భీమరాజు.

పశుపతికి వ్యాపారం కంటే ఏదీ ముఖ్యం కాదు. డబ్బుకంటే ఏదీ ఎక్కువ కాదు. తను రూపొందించే బ్లూఫిల్ముల్లో నటించే అమ్మాయిల్ని ముందుగా అనుభవించాలంటే అనుభవించగలడు. కానీ అతడు అలా చెయ్యడు. బిజినెస్ డీల్ పూర్తి అయి, మార్కెట్ చేయడానికి సీడీలు సిద్ధంగా వున్న తర్వాతే ఆ అమ్మాయిలతో ఆ అనుభవాన్ని పంచుకుంటాడు.

''సార్...మంచి మూడ్‌లో వున్నట్టున్నారు, ఎంజాయ్ చేయండి సార్..'' అంటూ కన్నుగీటాడు భీమరాజు.

అతడి భుజం మీద పిడికిలితో గుద్ది, నవ్వుతూ పక్కరూంలోకి అడుగుపెట్టాడు పశుపతి.

ఆ రూమ్‌లో పెళ్లికూతురు ముస్తాబులో మంచం మీద దిగాలుగా కూర్చుని వున్న మదాలసను చూసేసరికి, అతడి కళ్లముందు ప్రపంచం తలక్రిందులైంది. భూగోళం పగిలినట్టు గుండెల్లో అలజడి రేగింది. ఫెళఫెళలాడుతూ నవనాడులూ కృంగిపోయాయి.

పశుపతి నిలువునా కుప్పకూలిపోయాడు.

మదాలస ఎవరో కాదు, అతడి కూతురు!

సాలెపురుగు, తాను అల్లుకున్న గూడులో తానే చిక్కుపడిపోతుంది. గూడు నుంచి బయటికి రాలేక గిలగిలా తన్నుకు చచ్చిపోతుంది. ఇలాంటి నీతిబాహ్యమైన పనులు చేసేవాళ్ల పరిస్థితీ అంతే! ఇతరుల జీవితాలతో గేమ్ ఆడుతున్నామనుకుంటారు వాళ్లు. కానీ తమ జీవితాలతో తామే గేమ్ ఆడుతున్నామని వాళ్లకి తెలీదు!

*

## మనమీదేనత్రోయ్... సరసి..

